# నవభూమి హైదరాబాద్

06 ఏప్రిల్,2025 ఆదివారం|పేజీలు:12

www.epaper.navabhoomi.in


## లోకాయుక్తగా
# జస్టిస్ రాజశేఖర్‌రెడ్డి



**హైదరాబాద్-నవభూమిబ్యూరో:** తెలంగాణ లోకాయుక్త, సమాచార హక్కు కమిషన్, మానవ హక్కుల కమిషన్‌పై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. లోకాయుక్తగా హైకోర్టు రిటైర్డు జడ్జి జస్టిస్ ఏ రాజశేఖర్‌రెడ్డి, మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ షమీమ్ అక్తర్ పేర్లను ఖరారు చేసింది. సమాచార హక్కు కమిషన్ ప్రధాన కమిషనర్ (సీఐసీ)గా సీనియర్ ఐఎఫఎస్ అధికారి జీ చంద్రశేఖర్‌రెడ్డి పేరు తుది పరిశీలనలో ఉన్నట్లు తెలిసింది. లోకాయుక్త, మానవ హక్కుల కమిషన్ చైర్మన్ ఎంపిక వివరాలను గవర్నర్ ఆమోదం కోసం పంపించింది. గవర్నర్ నేడో రేపో నియామక ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు సమాచారం. ఈ అంశంపై శనివారం సచివాలయంలో సీఎం రేవంత్ అధ్యక్షతన సమావేశం జరిగింది. నియామకాలపై విడివిడిగా చర్చించారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, సీఎంవో ముఖ్య కార్యదర్శి వి.శేషాద్రి పాల్గొన్నారు. లోకాయుక్తగా నియమితులు కానున్న జస్టిస్ రాజశేఖర్ రెడ్డిని గత ఏడాది జనవరిలో తెలంగాణ రియల్ ఎస్టేట్ అప్పిలేట్ ట్రైబ్యునల్ చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ప్రస్తుతం ఆయన ఆ పదవిలో కొనసాగుతుండగానే లోకాయుక్తగా ఎంపిక చేసింది. ఆయన నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం సిరసనగండ్ల గ్రామానికి చెందినవారు. 2022 మే నెలలో హైకోర్టు జడ్జిగా పదవీ విరమణ చేశారు.



## సెలెక్షన్ కమిటీ సమావేశానికి
# కేసీఆర్ గైర్హాజరు

**హైదరాబాద్, ఏప్రిల్ 5:** హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (%జవీ =వఝుత్ష్ర =వ,,,,ఎ%) అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ (%ఖీశీతీఎవతీ జవీ ఖజ=%) డుమ్మాకొట్టారు. ప్రతిపాదిత పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు (%+శీజవతీఅశీతీ జీఱంష్ట్రఅబ,వజ ఝుతీఝు%) తెలంగాణ ప్రభుత్వం (%ువశ్రీఝుఅస్త్రుఋు +శీజ్%) పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్‌సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా ఈరోజు (శనివారం) సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహిస్తున్నారు. ఈ మూడింటికి సెలెక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు పలువురు సభ్యులు ఉంటారు.



ఈ మూడు కమిటీలో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలెక్షన్ కమిటీ సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలెక్షన్ కమిటీలో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ సమావేశాలు ముగిశాయి. హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలక్షన్ కమిటీ సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు విస్తృతంగా ప్రచారం జరుగుతోంది.

## కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం..
# ఆ మూడు పార్టీలు ఒక్కటే

### ❑ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ ఎద్దేవా



**హైదరాబాద్:** తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, మిగతా పార్టీలన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ వేదికగా ఆయా పార్టీల బంధం బయటపడిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బయట తిట్టుకుంటూ ఎంఐఎంతో అంతర్గతంగా కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు లక్ష్మణ్. చెన్నైలో ఆ రెండు పార్టీలూ ఒకే వేదిక పంచుకోవడంతోనే వారి మధ్య బంధం బయటపడిందని విమర్శనాస్త్రాలు సంధించారు. బీజేపీ అన్ని ఎన్నికల్లో విజయం సాధిస్తుండటంతో తమకు పుట్టగతులు ఉండవని కాంగ్రెస్, బీఆర్ఎస్ ఏకమవుతున్నాయని మండిపడ్డారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటే..**

గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు ఇద్దరూ కలిసి కుట్రలు చేశారని సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ పోటీ చేయకుండా పరోక్షంగా మజ్లిస్ గెలిచేందుకు తోడ్పాటు అందించారని మండిపడ్డారు. ఈ 3 పార్టీల కుట్రా రాజకీయాలను ప్రజలు తిప్పికొడతారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన అంశం పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడంతో భాష పేరుతో వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆరోపణలు గుప్పించారు. దానికి కుట్రదారులుగా సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కేటీఆర్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు, ఫోన్ ట్యాపింగ్, ఫార్ములా ఈ-రేసింగ్ విషయంలో ఆరోపణలు చేసి అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ఆ అంశాలనే పక్కన పెట్టిందని ధ్వజమెత్తారు.

**వక్ఫ్ బిల్లుపై కుట్రలు..**వక్ఫ్ బోర్డు పేరుతో ఏళ్లపాటు పేదల భూములు దోచుకున్నారని ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. అలాంటి వారి వల్ల పస్మంద, షియా, బోరా ముస్లిం సమాజాలు ఇంకా పేదరికంలో మగ్గిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

# అల్లాడి దంపతుల ఔదార్యం

### ❑ అనాథ విద్యార్థులకు రూ.10 వేల వితరణ



**వనస్థలిపురం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** స్థానిక వనస్థలిపురం హిల్స్ కాలనీలో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఉద్యోగి అల్లాడి లక్ష్మీనారాయణ – సువర్ణ దంపతులు అనాథ విద్యార్థులకు 10 వేల రూపాయల సహాయాన్ని అందజేసి తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ఇదే కాలనీలోని శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ నందు వచ్చే సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న వి. మహేష్, పి. గోపి అనే విద్యార్థులకు 10వ తరగతి పుస్తకాలు, ఏకరూప దుస్తులు కొరకై శనివారం వారి స్వగృహంలో ఈ మొత్తాన్ని అందజేశారు. ఈ విద్యార్థులు ఎల్ బి నగర్ అనాథ విద్యార్థి గృహంలో ఉంటూ శ్రీ ఆదిత్య ఐఐటి కాన్సెప్ట్ స్కూల్ లో ఉచిత విద్యను పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న అల్లాడి దంపతులు ఈ మొత్తాన్ని అందజేయడం జరిగింది. గత విద్యా సంవత్సరాలలో కూడా ప్రతి సంవత్సరం ఈ దంపతులు తమ వంతుగా అనాథ విద్యార్థులకు కుల మతాలకు అతీతంగా ఆర్థిక సహాయాన్ని అందజేస్తుండటం విశేషం. దురలవాట్లకు దూరంగా ఉండి, విద్యలో ప్రతిభను ప్రదర్శించి, ఉన్నత స్థాయిలో భవిష్యత్తులో నిలబడాలని వారు ఆకాంక్షించారు. అనాథ విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న వారికి సంస్థ చైర్మన్ డాక్టర్ కె ఎస్ వి సుధాకర్, ప్రిన్సిపాల్ సరిత, అడ్మిన్ ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అనాథ అతిథి గృహం నిర్వాహకులు రాజేష్, పలువురు కాలనీ వాసులు అభినందనలు తెలియజేశారు

# ఉరుములు, మెరుపులతో వర్షాలు

**హైదరాబాద్:** తెలంగాణ వ్యాప్తంగా ఆరు రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. శని, ఆదివారాల్లో వాతావరణం పొడిగా ఉంటుందని, ఏప్రిల్ 7 నుంచి 12 వరకూ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది.ఈనెల 7, 8 తేదీల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తుపాన్ వచ్చే అవకాశం ఉందని, అలాగే గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అలాగే 8, 9 తేదీల్లోనూ ఉరుములు, మెరుపులతో కూడిన తుపాన్ వచ్చే ప్రమాదం ఉందని, ఆయా తేదీల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల



వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ప్రమాదం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. అలాగే ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. కావున, ఆయా జిల్లాల ప్రజలు, పశువుల కాపరులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఏప్రిల్ 7 నుంచి 12 వరకూ జాగ్రత్తగా ఉండాలి.

# శేరిలింగంపల్లి ప్రజలకు 'శ్రీరామ నవమి' శుభాకాంక్షలు

## పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 5:** శ్రీరామ నవమి పండుగ సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలకు, కార్పొరేటర్లకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు పిఎసి చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలు అందరూ సుఖ శాంతులతో గడపాలని ఆకాంక్షించారు. వివాహ పద్ధతి ఎలా జరగాలో శ్రీరామ నవమి, సీతారామ కళ్యాణం నేర్పి చూపించిన అవతారమే శ్రీరామ అవతారము అని పేర్కొన్నారు. రామచంద్ర మూర్తి అవతార పరిసమాప్తి జరిగి ఉండవచ్చుగానీ రామనామ వైభవము మాత్రము అలాగే నిలిచిపోయిందని అన్నారు. వశిష్ఠుడు ఇచ్చిన రామనామము అన్న అక్షరము అష్టాక్షరీ మహా మంత్రములోని ప్రధానమైన బీజాక్షరము.. మకారము పంచాక్షరీ మహా మంత్రములో ఉన్న ప్రధానమైన బీజాక్షరము.. రామ అన్నప్పుడు అగ్ని బీజము, అమృత బీజము అనుసంధానము కలుగుతుందన్నారు. రామ నామమును చదువుతుంటే "రా" అని ఉచ్చరించడం వలన అగ్నిచేత పాపములు కాలిపోతాయి "మ" అన్నప్పుడు నోరు మూయబడి మళ్ళీ పాపములు లోపలకు వెళ్ళే అవకాశము ఉండదు. శ్రీరామ అన్నా రామ అన్నా నామమునకు అంత శక్తి ఉన్నదని, ఎంత కాలము రామనామము చెప్పబడుతుందో రామాయణము ఎంత కాలము చదవబడుతుందో ఎంతకాలము రామచంద్ర మూర్తిని మనము అనువర్తిస్తామో రాముడిని ఆదర్శముగా తీసుకుని బతుకుతామో అంతకాలము శ్రీరామ రాజ్యము విలసిల్లుతుందని, లోకము సుభిక్షముగా ఉంటుందని అన్నారు. రామచంద్రమూర్తి జీవితమును చెప్పుకుంటే చాలు అందరికీ రామ భక్తి కలుగుగాక.. స్వామి మన చేత రామనామము పలికించుగాక.. రాముని యొక్క బలము పెరుగుగాక.. అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేసారు

# బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మల్కాజిగిరి చింతల బస్తీ లో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల వద్ద శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ వి శ్రవణ్ పాల్గొని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ బిజెపి నాయకులు పాల్గొన్నారు.ల

# బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**భద్రాచలం ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు కోటా దేవదానం బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో అనేక అసమానతలను ఎదిరించి, పీడిత ప్రజల పక్షాన నిలిచి అతి చిన్న వయసులోనే చట్ట సభకి ఎన్నికై, ఎక్కువ కాలం పార్లమెంటు సభ్యునిగా, అలాగే ఎక్కువ కాలం కేంద్ర మంత్రిగా అనేక పదవిలలో కొనసాగిన రికార్డు సృష్టించి, అలాగే ఉక్కు మహిళగా పేరుగాంచిన ఇందిరాగాంధీ..

# ఇండ్ల మధ్యలో మురుగునీటి కాలువ నిర్మాణం ఆపాలి

■ 3 కాలనీల వాసుల తీర్మానం






**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 5:** ఇండ్ల మధ్యలో నుండి భారీ మురుగునీటి కాలువ నిర్మాణం పనులను తక్షణమే నిలిపివేయాలని మూడు కాలనీల వాసులు విజ్ఞప్తి చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఎఫ్.సి.ఐ. కాలనీ, టిఎన్ నగర్, విడియా కాలనీ వాసులు శనివారం మీడియా ముందు తమ భయాందోళనలను వ్యక్తం చేశారు. ఇండ్ల మధ్యలో నుండి మురుగునీటి కాలువ నిర్మాణం చేపట్టిన ఎస్.ఎన్.డి.పి. ప్రాజెక్ట్ వద్ద కాలనీవాసులు అందరు కలిసి తక్షణమే పనులు ఆపాలని కోరారు. ఈ సందర్భంగా విడియా కాలనీ అధ్యక్షుడు కె.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గురునాథ్ చెరువు నుండి వస్తున్న నాలా పనులు ఆపకుండా గతంలో ఉన్న నాలానే పెద్దగా చేయాలని విజ్ఞప్తి చేశారు. అదనంగా మరో వైపు నుండి భారీ కాలువ నిర్మాణం అవసరం లేదని మూడు కాలనీల అసోసియేషన్ సభ్యులు తీర్మానం చేశారు. ఈ సమావేశంలో విడియా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్ రెడ్డితో పాటు ఎఫ్సిఐ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షురాలు సుప్రజ, సెక్రెటరీ ఉమా కిషన్, టిఎన్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రమేష్, కాలనీల నాయకులు సమ్మెట ప్రసాద్, జగన్, శ్రీనివాస్, ఎంవి రావు, నిజాం అలీఖాన్, కప్పెర రమేష్, మంగలి శ్రీను, మహేందర్ గౌడ్, ఆసిఫ్ పటేల్, తాండ్ర రామచందర్, శశికాంత్, వెంకట్, సాయి, విజయ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, కాలనీవాసులు, పాల్గొన్నారు

# 9 ఏళ్లుగా రాములోరి కళ్యాణానికి తలంబ్రాలు

■ బియ్యపు గింజలపై 10.50 లక్షల శ్రీరామ నామాలు

■ 60 ఆలయాలకు 1.75లక్షల తలంబ్రాలు చేరవేత

■ సూక్ష్మ కళాకారిణి చలువాది మల్లి విష్ణు వందన










**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 5:** రామభక్తిని అందరికీ దరి చేర్చాలనే ఆశయంతో తొమ్మిదేళ్లుగా ఆధ్యాత్మిక సూక్ష్మ కళాకారిణి చలువాది మల్లి విష్ణు వందన బియ్యపు గింజలపై శ్రీరామ నామాలను లిఖిస్తున్నారు. నీ తలంపే మాకయ్య.. అంటూ సాగుతున్న ఆధ్యాత్మిక దినచర్యలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని సురక్ష ఎంక్లేవ్ కాలనీకి చెందిన వందన ఏటా చేపట్టే రాములోరి కళ్యాణం కొరకు శ్రీరామ దివ్య నామాన్ని బియ్యపు గింజలపై లిఖించి తలంబ్రాల రూపంలో అందజేస్తున్నారు. ఏప్రిల్ 6వ తేదీన జరగనున్న సీతారాముల కళ్యాణం కొరకు ఒక లక్ష 75 వేల బిఎఫ్ గింజలపై శ్రీరామ నామాలను లిఖించి తలంబ్రాలను సిద్ధం చేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు, ఒరిస్సా, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించనున్న 60 ఆలయాలకు రామభక్తుల చేతుల మీదుగా తలంబ్రాలు అందజేశారు. ఇప్పటి వరకు శ్రీరామ నామాల లిఖింపు సంఖ్య 10 లక్షల 50 వేలకు చేరుకుంటుందని చెప్పారు. 2016సంవత్సరంలో ప్రారంభమైన రాములోరి పవిత్ర తలంబ్రాల సేవను నిరాఘాటంగా కొనసాగిస్తున్నారు. 2017 సంవత్సరంలో ఒంటిమిట్ట కోదండ రాముని దేవస్థానానికి 1,11,111 తలంబ్రాలు అందించారు. 2020లో తిరుపతి జిల్లాలోని (ఉమ్మడి నెల్లూరు జిల్లా) సూళ్లూరుపేట శ్రీ బాలాంజనేయ దేవస్థానానికి 1,01,116 శ్రీరామ నామాలు, 2021లో హైదరాబాద్ కొండాపూర్ లోని శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయానికి 1,10,000 116 తలంబ్రాలను స్వామివారి కల్యాణానికి అందజేశారు 2023లో భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి 1,01,116 శ్రీరామ నామాలు, 2020లో అయోధ్య రామ మందిరం భూమి పూజకు 50,116 శ్రీరామ నామాలను బియ్యపు గింజలపై లిఖించి అందజేశారు. "భగవంతుడిని ప్రార్థించండి.. అది కుటుంబానికి రక్ష.." అని చెప్పడమే నా ప్రధాన ఉద్దేశం అని, రాముల వారి ఆరాధనకు సూక్ష్మ కళను జోడించానని చలువాది మల్లి విష్ణు వందన వివరించారు.

# నాగరికతకు చిహ్నం సీసీ కెమెరాల ఏర్పాటు

■ రాచకొండ కమిషనర్ జి. సుధీర్ బాబు



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి 05:** ఏప్రిల్ రాచకొండ పోలీస్ కమిషనరేట్, ఆధ్వర్యంలో 860 సీసీ కెమెరాల ఏర్పాటు జరిగింది, జి సుధీర్ బాబు ఐపీఎస్ మాట్లాడుతూ ఎల్బీనగర్ జోన్ పరిధిలోని, కాలనీలలో, సీసీ కెమెరాల ఏర్పాటు కు సహకరించి, ఏర్పాటుచేసిన కాలనీ, నాయకులకు కార్యకర్తలకు, ప్రజలకు ముందుగా అభినందనలు, తెలియజేస్తున్నాను, ఒక్క సీసీ కెమెరా, 100 మందితో, సమానం,, యాక్సిడెంట్, చోరీలు, అనేక రకాల, విషయాలను సీసీ కెమెరా ద్వారా పసికట్టే చక్కటి అవకాశం మనకు దక్కుతుంది, కాబట్టి ఏర్పాటు చేసుకోవాలి ఫోక్స్ చట్టం గురించి వారి పైన విధించిన కేసుల గురించి కూడా వివరించాడు, నగర బహిష్కరణ, కార్యక్రమం, రాచకొండ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఇద్దరు వ్యక్తులపై ప్రయోగించడం జరిగినది అని తెలియజేశారు. నేరస్తులకు 41 మందికి జైలు శిక్ష విధించాము, ఫోక్సో 9 కేసులు విధించాము అని తెలియజేశారు, సీసీ కెమెరాలు ఏర్పాటు మన తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువగా జరిగింది అని గుర్తు చేశారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించండి ఆనందంగా జీవించండి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో, వనస్థలిపురం ఏసీబీ, కాశి రెడ్డి , ఎల్బీనగర్ ఏసీబీ కృష్ణయ్య ఎల్బీనగర్ జోన్ పరిధిలో సిఐ లు, ఎస్సైలు కాలనీ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మాదిగల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్

## కాంగ్రెస్ నేత ఎం. యుగంధర్ రెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 5 (ప్రతినిధి):** మాదిగ జాతి ముద్దు బిడ్డ, మాదిగల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన అడుగుజాడల్లో మాదిగలు నడవాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి నియోజకవర్గం ఎ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తాలో ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా. బాబు జగ్జీవన్ రామ్ జయంతి అధికారిక వేడుకల్లో ఆయన పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దళిత వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై అవగాహన కలిగి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు. మాదిగల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని, దళితుల హక్కుల కోసం ఎస్సి వర్గీకరణను చేపట్టిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మల్లిగారి లక్ష్మయ్య, బందీగా బాల నర్సింహా, నల్లాల రమేష్, కుక్కల రమేష్, ప్రసన్న కుమార్, జిల్లా ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, గజానంద్ శేఖర్, జల్లా శివ, మాదరి శ్రీనివాస్, రిషి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# 7 న రాందేవ్ రావు హాస్పటల్‌లో ఉచిత తల్లి పిల్లల వైద్య శిబిరం




**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05, (నవభూమి ప్రతినిధి) :** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్క రించుకుని ఈ నెల 7న ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు కూకట్ పల్లి లోని రాందేవ్ రావు హాస్పటల్ లో ఉచిత తల్లి పిల్లల వైద్య శిబిరం నిర్వహించ నున్నట్లు హాస్పటల్ వైద్యనిర్వాహకులు ఎం.డి. డాక్టర్ కె. కమలాకర్, సీఈఓ డాక్టర్ యోబులు తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్తి బిగినింగ్, హోప్ ఫుల్ ఫ్యూచర్ అనే నినాదాన్ని ప్రకటించింది. దీనిలో భాగంగా తల్లి, శిశువుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తోందన్నారు. ఈ శిబిరం హాస్పటల్ ప్రాంగణంలో జరుగుతుందని తెలిపారు. ఇందులో పలు ముఖ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించనున్నారని తెలిపారు. గైనెకాలజీ కన్సల్టేషన్, పీడియాట్రిక్ కన్సల్టేషన్, మామోగ్రఫీ (రొమ్ము క్యాన్సర్ స్క్రీనింగ్), హెచ్ పివి వ్యాక్సినేషన్ (మొదటి డోస్), జీఆర్బీఎస్ (రక్తంలో చక్కెర స్థాయి పరీక్ష), పాప్ స్మియర్ వంటి వైద్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళలు, తల్లులు, పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గ్రాడ్యుయేట్ డే

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 5: (నవభూమి ప్రతినిధి)** రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్లో, కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్ డైరెక్టర్లు తీగల శ్రీశాంత్, కూన రన్ వీర్ ప్రతాప్ విచ్చేసి యు.కె.జి విద్యార్థులకు సర్టిఫికెట్లు మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంట్స్కూల్ప్రిన్సిపల్, కరస్పాండెంట్, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నా రు.




# 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపును కేంద్రం ఆమోదించాలి

- వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షులు వేముల వెంకటేష్

**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 5 (నవభూమి ప్రతినిధి):** 42 శాతం బీసీ రిజర్వేషన్ల పెంపును కేంద్ర ప్రభుత్వం తక్షణం ఆమోదించాలని వడ్డెర సంఘం జాతీయ అధ్యక్షుడు వేముల వెంకటేష్, వడ్డెర సంఘం రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షులు వరికుప్పల శ్రీశైలం అన్నారు. విద్యా, ఉద్యోగ రాజకీయ రంగాలలో బీసీలకు 29 శాతం నుంచి 42% శాతం రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టి ఆమోదం తెలుపాలని డిమాండ్ చేశారు. శనివారం నగరంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ రాహుల్ గాంధీ భారత్ జూడో యాత్రలో భాగంగా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ వస్తే బీసీ కులగణన చేసి తీరుతామని హామీ ఇచ్చారని ఆ హామీని ఎన్నికల మేనిఫెస్టోలో కామారెడ్డి డిక్లరేషన్ పేరిట స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రకటించారనీ అన్నారు. దానికి అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చిన అనంతరం కులగణన సర్వే పూర్తి చేసిందని ఇప్పుడు 29 శాతం నుంచి 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో బీసీ బిల్లును ఆమోదించడం చారిత్రాత్మకం అన్నారు. చిత్తశుద్ధితో కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ బీసీ సంక్షేమ సంఘం పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీలో బీసీ బిల్లుకు మద్దతు పలికిన బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఐ పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సిఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం బీసీ బిల్లు పెట్టి ఇక్కడ పని పూర్తి చేశారని ఇక మిగిలింది కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పైనే ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంకు చెందిన బిజెపి కేంద్ర



మంత్రులు, ఎంపీలు, నాయకులు పీఎం నరేంద్ర మోడీని, బీజేపీ పార్టీని ఒప్పించి 42 శాతం రిజర్వేషన్లను సాధించేందుకు బాధ్యత తీసుకోవాలని అన్నారు. రాజ్యాంగ సవరణ చేసి రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 సి ప్రకారం రాష్ట్రపతి ఆమోదం పొంది పార్లమెంట్లో 2/3 మెజార్టీతో బిల్లు ఆమోదం పొంది చట్టంగా తయారై రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చితే అప్పుడు బీసీలకు రాజ్యాంగ రక్షణ ఏర్పడుతుందని అన్నారు.ఇంతవరకు బీసీ బిల్లు సవ్యంగా ముందుకు జరిగిందని,ఇక పూర్తిచేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వం,బిజెపి పైనే ఉన్నదని అన్నారు. ఈ య్నొక్క కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు బోదాస్ నరసింహ, మామిడిపల్లి రాజేష్ గౌడ్, వల్లెపు గణేష్, సరని శ్రీశైలం చారి, బోదాసు కృష్ణంరాజు, పల్లపు లక్ష్మణ్, సరళి వాసు చారి తదితరులు ఉన్నారు

# పేదల కడుపు నింపేందుకే సన్న బియ్యం పంపిణీ

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే



**అబ్దుల్లాపూర్ మెట్, ఏప్రిల్ 5 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్రంలోని నిరుపేదల కడుపు నింపేందుకే రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేపడుతున్నట్లు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రేషన్ షాప్ ల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం పరిధిలోని అబ్దుల్లాపూర్ మెట్ మండల కేంద్రంతో పాటు ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలో లబ్ధిదారులకు బియ్యం పంపిణీ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడు సంతోషంగా ఉండాలనేది ప్రజా ప్రభుత్వం ఉద్దేశం అని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహాలక్ష్మి, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, ఇందిరమ్మ ఆత్మీయ బరోసా వంటి పథకాలతో మహిళలు అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో





ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి, డీఎస్ఓ శ్రీనివాసరావు, తహసీల్దార్ లు సుదర్శన్ రెడ్డి, సునీత రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు చిలుక మధుసూదన్ రెడ్డి, కే గురునాథ్ రెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ముప్పు భిక్షపతికి ఘనంగా సన్మానం

**ఖైరతాబాద్ ఏప్రిల్ 05 (నవభూమి ప్రతినిధి)-** శనివారం రోజున కుత్బుల్లాపూర్ నియోజక వర్గ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు.. ముప్పు. బిక్షపతి ని ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరాలు మారిన తలరాతలు మారక ఎన్నో ప్రభుత్వాలు వచ్చిన రజకుల పరిస్థితి ఆగమ్యగోచరంగా ఉంది ఎవరు పట్టించుకోక రాజకీయ నాయకులు అధికారులు నిర్లక్ష్యం వల్ల రజకుల పరిస్థితులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడిలాగే ఉండిపోయాయి ఇవన్నీ సంపాదించుకోవడానికి సాధించుకోవడానికి ఒకటే మార్గం రజకులందరు ఏకం కావాలి విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందరిలా మనకు దక్కాలంటే ఒకటే మార్గం ఎస్సీ జాబితాలో మన రజకులను చేర్చాలి. అన్నారు ఎస్సీ జాబితాలో చేసినప్పుడే మనకున్న అవకాశాలను మనకు కావలసిన అవసరాలను తీర్చుకోవడానికి అవకాశం ఉంటుందని. దానికోసం నాతో పాటు నా రజక సమాజం ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని వారన్నారు ఇంతకాలం మన సమస్యలను పరిష్కరించేవారు లేక మన బతుకులు బాగు చేసేవారు లేక మన బతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా మారిపోయింది కావున ఇక మన సమస్యల పరిష్కారం కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం ఎస్సీ సాధన ముఖ్యం దానికోసం నాతో పాటు నా రజక సోదరీ సోదరులందరూ కలిసి రావాలని వారు పిలుపునిచ్చారు.వెంకటయ్య ,మల్లేష్, సదానందం, వీరేశం ,కనకయ్య తదితరులు పాల్గొన్నారు ముప్పు భిక్షపతి నీ సన్మానించినా వారిలో అన్నారు

# ఎల్లమ్మబండ పీజేఆర్ చౌక్‌లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన సీనియర్ టిఆర్ఎస్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05, (నవభూమి ప్రతినిధి) :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని అల్వీన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ చౌక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎర్రబెల్లి సతీష్ రావు పాల్గొని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వగ్రహించిన సమాజ సమానత్వం, పేదల హక్కుల కోసం చేసిన పోరాటాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సాయి గౌడ్, రాము, రాజు, శ్రీనివాస్, అరవింద్, ఖాజా, అనిల్, శేఖర్, శంకర్ గౌడ్, లక్ష్మి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణం

## టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05, (నవభూమి ప్రతినిధి) :** ఉప్పల్ భాగయత్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్ లో సనాతన ఎంటర్‌ప్రెన్యూర్స్ అసోసియేషన్ సీ ఆధ్వర్యంలో శ్రీ సీతరామ కళ్యాణం మహోత్సవం అంగరంగ వైభశంగా నిర్వహించారు. ఈ వేడుకలకు టీపీసీసీ అధికార ప్రతినిధి, సీ జాతీయ అధ్యక్షులు డా. సత్యం



శ్రీరంగం ఇందుమతి శ్రీరంగం దంపతులు పాల్గొని శ్రీ సీతారామ స్వామి వారి కల్యాణ మహోత్సవం వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణల మధ్య ముత్యాల తలంబ్రాలతో భక్తి శ్రద్దలతో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు.



# ఘనంగా జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## ■ హాజరైన పలువురు ప్రముఖులు, నాయకులు, సంఘ సభ్యులు కాలనీవాసులు







**కూకట్‌పల్లి, ఏప్రిల్ 5 (నవభూమి ప్రతినిధి):** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, నాయకులు, సంఘ సభ్యులు, కాలనీవాసులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన పి.ఎ.సి చైర్మన్, ఎమ్మెల్యే శ్రీ అరికెపూడి గాంధీ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానం చేసి, కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్. చంద్రకాంత్, సంజీవ రెడ్డి, కార్పొరేటర్ రోజా దేవి, గొట్టుముక్కల భాస్కరరావు, గొట్టుముక్కుల పాండురంగారావు, గొట్టుముక్కుల దేశాలు, ఆర్. కార్తీక్ రావు, కురుమూర్తి స్వామి, మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రరావు, జి. నర్సింగరావు, డాక్టర్ వంశీ, తాండవ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భగవాన్, శ్రీధర్, సూర్యనారాయణ, సుధాకర్, జి. ప్రసాద్, వెంకట్ రాజ్, పురుషోత్తం, కిషోర్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మూర్తి, గ్రానైట్ సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. వేడుకలో పాల్గొన్న వారందరికీ, తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నట్లు జనంపల్లి పురేందర్ రెడ్డి తెలిపారు

# బాబు జగ్జీవన్ సేవలు మర్చిపోలేనివి

## ■ మల్కాజిగిరి శాసనసభ్యులు మర్రి రాజశేఖర్ రెడ్డి





**అల్వాల్ , నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 4 :** భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ సేవలను దేశ ప్రజలు ఎన్నటికీ మర్చిపోలేరని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చెప్పారు. శనివారం 135 డివిజన్ వెంకటాపురంలో నీ యాదమ్మ నగర్ లో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు తదనంతరం అమ్మవారి గుడి వద్ద మొక్కలు నాటారు బస్తిని కలియ తిరిగి వారికి కావలసిన మౌలిక సదుపాయాలను గుర్తించి అండగా ఉంటానని అభయమిచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ కార్పొరేటర్లు సబితఅనిల్ కిషోర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ బచ్చులకూర స్వామి కురుమయ్య వెంకట స్వామి మధు రాము వెంకటేష్ సురేష్ నరసింహ పవన్ లోకేష్ సతీష్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు

# సమసమాజ స్థాపన కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి: 05 : ఏప్రిల్** కొత్తపేట పద్మావతి కల్యాణ మండపం నందు జై బాపు జై భీమ్, జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమం ని ఆర్. కె పురం, సరూర్నగర్ కాంగ్రెస్ పార్టీ సంయుక్తం గా భార్గవ్ రామ్ నెత్రుత్వం లో ఆర్. కె పురం డివిజన్ అధ్యక్షుడు గణేష్ పున్న నేత సబాద్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమం కి ముఖ్య అతిది కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి కచ్చన్న గారి లక్ష్మా రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకడు దేప భాస్కర్ రెడ్డి, విచ్చేసి వారు మాట్లాడుతూ ఈ దేశం కి స్వాతంత్ర్యం రావడం లో గాంధీ పాత్ర ఎంతో గొప్పది అని తాను చూపిన శాంతి, అహింస మార్గలు నేటి యువతకి ఎంతైనా అవసరం ఉంది అని సత్యం ని విడనాడకుండా ఎల్లపుడు సత్యన్నే ప్రపంచానికి పంచాలని అన్నారు, ఈ భారత దేశం అనేది అన్ని మతాల ప్రజలు స్వేచ్ఛ స్వతంత్ర గా జీవించాలని వారి మత ధర్మలను వారు పాటిస్తూ ఇతర మతాలను గౌరవించాలని అంటరాని తనాన్ని అంతం చేయాలనీ అణగారిన వర్గాల అభ్యున్నటికై డా బాబా సాహెబ్ అంబేద్కర్ ఎంతో శ్రమించి గొప్ప గ్రంథం అయినా భారత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసారు కానీ నేటి బా. జ పా పార్టీ పది సంవత్సరాల నుండి కేంద్రం లో అధికారం లో ఉండి రాజ్యాంగాన్ని మరియు రాజ్యంగం కల్పించిన హక్కులను తుంగలో తొక్కుతూ ప్రజలను మతాల వారీగా విడగొడుతూ రాజకీయం చేస్తూ దేశాన్ని విచ్చినం చేసే ప్రయత్నం చేస్తుంది కాబట్టి ప్రజలకు వాస్తవికతను తెలియ చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని అన్నారు కాంగ్రెస్ పార్టీ లక్ష్యం సమసమాజ స్థాపన అని అన్నారు ఈ కార్యక్రమంలో లో చిగురింత పారిజాత, అనిత, బోయిని శంకర్ యాదవ్, నల్లెంకి ధనరాజ్ గౌడ్, చిలుక ఉపేందర్ రెడ్డి, బండి మధుసూదన్ రావ్, శివ ప్రసాద్, జంగారెడ్డి, ఇమ్రాన్ అలీ సంతోష్,యునస్, కరీం, రమేష్,అరుణ, లక్ష్మి,సుశీల, రవళి, రేణుక, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

# సిపిఐ ఆధ్వర్యంలో యాప్రాల్‌లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు




**అల్వాల్, నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 5 :** బాబు జగ్జీవన్ రామ్118 వ జయంతిని జయప్రదం చేయాలని కాంక్షిస్తూ భారత కమ్యూనిస్టు పార్టీ కార్యాలయం యాప్రాల్ లో ఏర్పాటు చేయడం జరిగింది. దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు కే సహదేవ్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దళితుల కోసం చేసినటువంటి ఎన్నో పోరాటాలు చేసి డిప్యూటీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి వ్యక్తి ఆయన ఆయన లేని లోటు తీరని వ్యక్తం చేశారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ఆధ్వర్యంలో నివాళు లర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి పి చంద్రయ్య రైతు సంఘంరాష్ట్ర నాయకులు డీ జంగయ్య ఏఐటీయూసీ నాయకులు బి నరేంద్ర చారి సిపిఐ నాయకులు విజయ కుమార్ సిపిఐ శాఖ కార్యదర్శి వై వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# వెంకటాపురం డివిజన్లో జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమం విజయవంతం చేయండి





**అల్వాల్, నవభూమి ప్రతినిధి ,ఏప్రిల్ 5 :** అల్వాల్ సర్కిల్ పరిధిలో ని వెంకటాపురం డివిజన్లో జై బాబు జై భీమ్ జై సమ్మిదాన్ కార్యక్రమంలో పూర్తిగా విజయవంతం చేయాలని కార్యక్రమం ఇన్చార్జ్ తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫైన్ చెప్పారు .కార్యక్రమంలో భాగంగా శనివారం వెంకటాపురంలో పర్యటించారు .కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఇంటి ఇంటికి చేర వేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని చెప్పారు కార్యక్రమంలో 135 డివిజన్ వెంకటాపురం. నిమ్మ అశోక్ బ్లాక్ ప్రెసిడెంట్ అల్వాల్ సర్కిల్, లక్ష్మి కాంత్ ఇంచార్జి ఇతరులు పాల్గొన్నారు

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 5 :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు . శనివారం బాబు జగ్జీవన్ రామ్ గారి 118 వ జయంతి సందర్భంగా ఖమ్మం రోడ్డు లోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు

# బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహణ

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** హయత్ నగర్ మండల కేంద్రంలో ఎర్ర రవీందర్ పారంద స్వామి ఆధ్వర్యంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ రాజకీయ దురంధరుడు పరిపాలన దక్షుడు సంఘసంస్కర్త అంటరానితనంపై పోరాటం చేసిన యోధుడు అతి చిన్న వయసులోనే లెజిస్లేటి అసెంబ్లీగా బ్రిటిష్ ప్రభుత్వం ప్రభుత్వం చేత ఎన్నికై తరువాత పార్లమెంటు మెంబర్గ వివిధ శాఖల మంత్రిగా ప్రధాన మంత్రుల చేత మెప్పు పొందిన మేధావని అని కొ నీ ఆడారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి మాజీ కార్పొరేటర్ ముద్దగొని లక్ష్మీ ప్రసన్న గౌడ్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ మాజీ అధ్యక్షులు గజ్జి శ్రీనివాస్ యాదవ్ బిజెపి నాయకులు బండర్ భాస్కర్ ఉగాది ఎల్లప్ప



గంగని శ్రీనివాస్ పారం ద మహేష్ జెక్కిడి రఘువీర్ రెడ్డి కెవిపిఎస్ నాయకులు ఏర్ప నరసింహ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇరిగి రమేష్

బర్రె రాజకుమార్ గారు మాజీ కౌన్సిలర్ మండల్ కోటీశ్వరావు సుక్క వెంకటేష్ ఇంకా అనేకమంది వివిధ రాజకీయ పార్టీల నాయకులు వివిధ బహుజన సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులర్పించడం జరిగింది

# బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకల్లో పాల్గొన్న మాధవరం రంగారావు






**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05, (నవభూమి ప్రతినిధి) :** భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం 117 వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో గల రిక్షాపుల్లర్స్ కాలనీలో మహనీయునికి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రంగారావు మాట్లాడుతూ జగ్జీవన్ రాం పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త రాజకీయవేత్త అని బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి అతను బాబూజీగా ప్రసిద్ధుడయ్యారన్నారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారనీ 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్లోని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బాబు, యశ్వంత్, ప్రవీణ్, విక్రం, బాబు, మురళి, రాజేందర్, రామచందర్, బాబురావు, సోమయ్య, కె.వి. రావు, జై, కిరణ్, వెంకట్, రాములు, రాజు, రవీందర్, హరీష్, వినయ్, నవీన్, రవి, వెంకటేష్, మురళి, శానప్ప, మోహన్ చారి, రామ్మూర్తి, మాధవి రెడ్డి, శైలజ, అనురాధ, రాధిక, తదితరులు పాల్గొన్నారు

# నేడు గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశ్నించే గొంతులు పాలకుల అణచివేత సభ

## ■ ప్రజలే గద్దర్ అన్న వారసులు

**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి , ఏప్రిల్ 4:** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం 6 ఏప్రిల్ న సాయంత్రం ప్రశ్నించే గొంతులు పాలకుల అణచివేత కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సాంస్కృతిక శిఖరం తాత్విక వేత్త ప్రజాయుద్ధనౌక గద్దర్ పై కాల్పులు జరిగి 27 సంవత్సరాలు పూర్తి చేసుకుని 28వ సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు . కార్యక్రమానికి గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్ పర్సన్ రామన్ మెగసెసే అవార్డు గ్రహీత పద్మశ్రీ ప్రొఫెసర్ శాంతా సిన్హా పర్యవేక్షణలో వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణాల సారథ్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ నేషనల్ పోక్స్ పర్సన్ ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్ , ప్రముఖ రచయిత మీనా కంద స్వామి లు హాజరు కాగా గౌరవ అతిథులుగా అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి , శాసనమండలి సభ్యులు కవి రచయిత గోరేటి వెంకన్న, తెలంగాణ ట్రైకా చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్, విశ్రాంత హైకోర్టు జడ్జి జస్టిస్ చంద్రకుమార్, ఎంవి ఫౌండేషన్ జాతీయ కన్వీనర్ ఆర్ వెంకట్ రెడ్డి, ఆందోల్ మాజీ శాసనసభ్యులు సీనియర్ జర్నలిస్ట్ చంటి క్రాంతి కిరణ్ , రచయిత కవి గాయకులు జయరాజ్ , రచయిత కవి గాయకురాలు విమలక్క, గద్దర్ ఫౌండేషన్ సభ్యులు




క్రాంతి దళ్ అధ్యక్షులు సంఘం రెడ్డి పృథ్వీరాజ్ , ప్రముఖ ఆర్కిటెక్ట్ హాజీ జలాల్ ధర్వేష్ , సామాజిక కార్యకర్త సాంబమూర్తి, సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు, ప్రజా గాయకురాలు వేముల పుష్ప, బీసీ సంక్షేమం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ , ఏ ఎస్ కే జనరల్ సెక్రెటరీ భరత్ కొల్లూరి, ఇండియన్ నేషనల్ యువజన పార్టీ అధ్యక్షులు బందేల క్రాంతి కుమార్ , ఏఐపిఎస్ఓ సిటీ సెక్రటరీ జెకె శ్రీనివాస్ , కవి గాయకులు భీమసేన లతోపాటు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. కార్యక్రమానికి గద్దర్ ఫౌండేషన్ సభ్యులు వీసీకే పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జిలకర శ్రీనివాస్ స్వాగతం పలుకగా సమావేశానికి ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ సీనియర్ జర్నలిస్ట్ అల్లం నారాయణ అధ్యక్షత వహిస్తారు . కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా గద్దర్ ఫౌండేషన్ సభ్యులు సామ మల్లారెడ్డి వ్యవహరించగా సమావేశానికి దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ వందన సమర్పణ చేస్తారు. కార్యక్రమంలో గద్దర్ అభిమానులు మేధావులు కార్యకర్తలు కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నారు.

# యాప్రాల్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 5 :** యాప్రాల్ అంబేద్కర్ భవన్లో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని బాబు జగజీవన్ రామ్ జయంతి ఉత్సవాలు బ్రహ్మాండంగా జరిగినాయి ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యుడు ఎర్రోళ్ల నర్సింగరావు మాట్లాడుతూ బడుగు బలహీనవర్గాల దళిత నాయకుడు భారత రాజ్యాంగం ఫలాలు రిజర్వేషన్లు కాపాడుతూ వచ్చిన మహోన్నతమైన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు 1977 సంవత్సరములు స్వతగా కాంగ్రెస్ ఫర్ డెమోక్రసీ పార్టీని స్థాపించి అప్పటి జనతా పార్టీతో కలిసి భారత ఉప ప్రధానిగా రక్షణ శాఖ మంత్రిగా కేంద్రంలో ఎన్నో ఉన్నతమైన పదవులు వ్యవసాయ శాఖ మంత్రిగా కార్మిక శాఖ మంత్రిగా దేశానికి మహోన్నతమైన సేవలు అందించారు అలాగే బుర్కా కృష్ణ కృష్ణ మాట్లాడుతూ దళితులు ఐక్య మత్యంతో మన సంఘము ముందు ముందుకు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు అధ్యక్షుడు మహేష్ కుమార్ సెక్రటరీ ప్రేమ్ కుమార్ వందన సమర్పణ చేశారు ట్రెజరర్ బాలయ్య స్టీరింగ్ కమిటీ సభ్యులు రామచందర్ ఎం యాదగిరి వై పీ నరసింహ డివై కృష్ణ ఏపీ బాబు సభ్యులు ప్రవీణ్ కుమార్ సిరా నర్సింగరావు కే గోపాల్ ఎం నర్సింగ్ రావు ఆలూరి సూర్య కుమార్ ఆకుల శివకుమార్ మాల రాజు గాలం కృష్ణ సిహెచ్ రామకృష్ణ మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు రాబోయే అంబేద్కర్ జయంతి ఉత్సవాలను అన్న దానముతో పాటు ఘనంగా జరుపుకోవాలని సభ్యులు సూచించారు

# బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05, (నవభూమి ప్రతినిధి) :** భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయంగా నిలుస్తుందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ లో గల ఎమ్మెల్యే గాంధీ నివాసంలో చిత్ర పటానికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ తో పాటు ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లు పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ డా. బాబూ జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడిగా, పరిపాలన దక్షతతో దేశానికి విశేష సేవలందించిన మహానుభావుడన్నారు. ఆత్మవిశ్వాసంతో దళితుల అభ్యున్నతికి పాటుపడిన మహా వ్యక్తి అని అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం పై దేశ ప్రజలకు చైతన్యం కలిగించారన్నారు. నిమ్న వర్గాల నుండి పై స్థాయికి ఎదిగి, దేశానికి పాలనా రంగంలో గొప్ప సేవలందించారన్నారు. చిన్న రాష్ట్రాల ద్వారా దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు

# ఇండో పాక్ యుద్ధంలో బాబు జగ్జీవన్ రామ్

## భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర

- కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05, (నవభూమి ప్రతినిధి) :** ఇండో పాక్ యుద్ధంలో బాబు జగ్జీవన్ రామ్ భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం ఎస్ఎస్ఆర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆయన చిత్ర పటానికి శేరి సతీష్ రెడ్డి పూలమాలలు వేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పని చేశారన్నారు. కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి సంజీవరావు, మేకల మేకల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, రేష్మ, సరోజ, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు పాల్గొన్నారు

# సుదీర్ఘకాలంగా దేశానికి సేవలందించిన నాయకుడు బాబు జగ్జీవన్ రాం

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05, (నవభూమి ప్రతినిధి) :** వివిధ మంత్రిత్వ శాఖలలొ సుదీర్ఘకాలం పని చేసి దేశానికి సేవలందించిన నాయకుడు బాబు జగ్జీవన్ రాం అని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు ఎత్తిరి రమేష్ అధ్యక్షతన దళిత నాయకులు ఏ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమానికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావ్, నరేందర్ రెడ్డి, కేశవరావులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళ్ళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ జగ్జీవన్ రాం బీహార్ రాష్ట్రంలో జన్మించి చిన్ననాటి నుండే కుల వివక్షను ఎదుర్కొని సమానత్వం కోసం పనిచేసిన గొప్ప మానవతవాది అన్నారు. బలహీన వర్గాల ఆర్థిక వెనకబాటుపై అధ్యయనం చేసి సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. ఇలాంటి మహానాయకుని ఆదర్శంగా తీసుకొని అతని ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామరాజు, నర్సింగ్ యాదవ్, నరసింహచారి, మనుభూషన్, రాజు, ఆంజనేయులు, జ్యోతి, వెంకటస్వామి రెడ్డి, చాంద్ పాషా, రాయల్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గౌడవెల్లిలో నలుగురిపై దాడి

- ఆస్పత్రి పాలైన బాధితులు
- కుక్కల నియత్రించండి
- భూయాందోళనలో ప్రజలు





**మేడ్చల్- ఏ ప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** జిల్లాలో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. దీంతో జనాలు బెంబేలెత్తిపోతున్నారు. మనుషులు కనిపిస్తే చాలు వెంటబడి తరుముతున్నాయి. మేడ్చల్ జిల్లా గౌడవెల్లి లో ఒకేరోజు నలుగురిపై మేడ్చల్ లో ఒకరిపై దాడి చేసి గాయపరిచాయి అంటే పరిస్థితి ఏ విధంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. చిన్న పెద్ద అంటూ తేడా లేకుండా మనుషులు కనిపిస్తే చాలువారిపైదాడిచేస్తూగాయపరుస్తున్నాయి. కుక్కల దాడిలో గాయపడి ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. కుక్కల దాడుల విషయంలో హైకోర్టు జోక్యం చేసుకొని ఆగ్రహం వ్యక్తం చేసిన పశుసంవర్ధక శాఖ అధికారులు మాత్రం నిద్రమత్తులో ఉన్నారు.జిల్లాలో వీధికో పది కుక్కలు మేడ్చల్ జిల్లాలో వీధికో పది కుక్కలు దర్శనమిస్తాయి. రోడ్లపై తిరుగుతూ హల్ చల్ చేస్తాయి. అటువైపు వెళ్లిన పెద్దలు చిన్నర్లపై దాడులకు పాల్పడుతూ వెంటపడితరుముతున్నాయి. ముఖ్యంగా తెల్లవారుజామున వాకింగ్ కు వెళ్లే వారు కుక్కల వల్ల జంకుతున్నారు. పిల్లలను ఒంటరిగా బయటకు పంపాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. రాత్రి వేళలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఎటువైపు నుంచి ఏ కుక్క వచ్చి మీద పడుతుందో నన్న భయంతో ప్రజలు వణికిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కలను పట్టుకొని షెల్టర్ హోములకు తరలించి కుక్కల భారీ నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు

# శ్రీ రామాలయ భజన మందిరంలో నవమి కళ్యాణ మహోత్సవం

**పాల్వంచ టౌన్ ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** పాల్వంచ పట్టణంలోని శ్రీరామాలయ భజన మందిరంలో శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా కళ్యాణాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, ఆలయ మాజీ ధర్మకర్త చలవాది ప్రకాష్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భద్రాచలం దేవస్థానం తర్వాత భద్రాచలాన్ని మరిపించే విధముగా కన్నులు పండుగగా జరిగే శ్రీరామ నవమి కళ్యాణ మహోత్సవమునకు శ్రీ రామాలయ భజన మందిరంలో సీతారామ సేవాదళ్ మహిళలతో శ్రీరామ నామ జపం చేసుకుంటూ కళ్యాణ తలంబ్రాలు కలిపే కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం సీతారామ స్వామి వారి కళ్యాణాన్ని పురస్కరించుకొని దేవాలయం రంగురంగుల దీపాలంకరణ నిర్వహించడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం7:00 గంటలకు మూల విరాట్ కు సీతారామ కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. అనంతరం 12:00 గంటలకు సీతారామ కళ్యాణ స్వామి వారి కళ్యాణ మహోత్సవ నకు వచ్చే పది, పదిహేను వేల మంది శ్రీరామ భక్తులచే జై శ్రీరామ్ అనే నివాదంతో కళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నారు. కళ్యాణానికి వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు, మంచినీరు , అన్న ప్రసాదం, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాట్లను చేశామన్నారు.

# బాబు జగజీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి–** గుంటి అంజయ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాబు జగజీవన్ రామ్ జయంతి, ఉత్సవాలు ఘనంగా నిర్వహించాము అని బాలకృష్ణ తెలియజేశారు, ఆయన మాట్లాడుతూ, రాజకీయ దురంధరుడు, పరిపాలనా దక్షుడు, సంఘసంస్కర్త, అంటరానితనం పై పోరాటం చేసిన యూదుడు, అతి చిన్న వయసులోనే లెజిస్లేట్ అసెంబ్లీగా బ్రిటిష్ ప్రభుత్వం చేత ఎన్నికై తర్వాత పార్లమెంట్ మెంబర్గా, వివిధ శాఖల మంత్రిగా ప్రధాన మంత్రుల చేత మెప్పు పొందిన మేధావి అని కొనియాడారు, ఈ కార్యక్రమంలో, గౌరవ అధ్యక్షులు సిహెచ్ అశోక్, కన్వీనర్ ఎన్,బిక్షపతి, అధ్యక్షుడు వై సుధాకర్, జనరల్ సెక్రెటరీ రమావత్ రవి, లీగల్ అడ్వైజర్ రాజు తదితరులు పాల్గొన్నారు

# హైడ్రా కమిషనర్‌ను ఖాతరు చేయని భూ కబ్జాదారులు

## యాదావిధిగా అక్రమ నిర్మాణాలు - పట్టించుకోని రెవెన్యూ అధికారులు,

## గాజులరామారంలో రెచ్చిపోతున్న భూ బకాసురులు



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** హైడ్రా కమిషనర్ రంగనాథ్ వచ్చి 2రోజులు గడవక ముందే గాజులరామారం డివిజన్ లోని సర్వే నెంబర్ 325లో పట్టపగలే నిర్మాణాలు చేయిస్తున్న కబ్జాదారులు.ఇంత భయం లేకుండా నిర్మాణాలు చెయ్యడానికి కారణం అధికారులు కబ్జాదారులను అరెస్టు చేసి జైలుకు పంపకుండా వాళ్ళు,లేక వాళ్లకు మద్దతు ఇచ్చే నాయకులు, అధికారులకు లొంగడమే కారణమని ఇప్పటికైన అధికారులు తుతుమంత్రాంగ చర్యలు తీసుకోకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో వచ్చే వారం ఈ అధికారుల పైన కలెక్టర్,హైడ్రా కమిషనర్ గారికి సిపిఐ గా పిర్యాదు చేస్తామని సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి ఉమా మహేష్ అన్నారు

# ఆర్యవైశ్యులకు తన వంతు సహకారం అందిస్తా: మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్– ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని గాజులరామారం సత్యగౌరి ఫంక్షన్ హాల్లో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ హాజరై నూతన కార్యవర్గ సభ్యులకుశు భాకాంక్షలుతెలియజేశారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి.. అమ్మవారి చిత్రపటానికి పూలమాల వేసి నమస్కరించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆర్యవైశ్య సంఘానికి 200 గజల స్థలం ఇచ్చాను అలాగే ఆలయ అభివృద్ధికి చాలా కృషి చేశానని గుర్తుచేశారు. నియోజకవర్గంలో అన్ని కులాలు సంక్షేమ సంఘాల వలే ఆర్యవైశ్య సంఘానికివారిసంక్షేమానదోహదపడతానన్నారు..ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు పవన్ కుమార్ గుప్త, ప్రధాన కార్యదర్శి జగదీష్ గుప్త,వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ గుప్త, వైస్ ప్రెసిడెంట్ వంశీ గుప్త కార్యవర్గ సభ్యులు,ఆర్యవైశ్య కుటుంబ సభ్యులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## కౌకూర్‌లో ఘనంగా భారత ఉప ప్రధాని

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**అల్వాల్ , నవభూమి ప్రతినిధి ,ఏప్రిల్ 5 :** భారత మాజీ ఉప బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు. మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో (జేబీఎస్) మహిళా నాయకురాలు జక్కుల భాగ్యమ్మ.దొంతు లక్ష్మీబాయి. .హెచ్ మంగ. సలవదారులు జిపి శ్యామ్ రావు. దళిత రత్న పోతరాజు శ్రీనివాస్. గుమ్మడి బాల నరసింహ. మేకలు రమేష్. బెల్లంపల్లి సత్యనారాయణ. తుమ్ములు నర్సింగ్ రావు. వై రవి. పి బి రాజు. గంపల రఘు. బంగారు రాజు. జీ నర్సింగ్ రావు. స్థానిక సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు**

బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఏప్రిల్ 5 విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఏప్రిల్ 14న మహనీయుల విగ్రహాలకు ప్రభుత్వం తరఫున పూలమాల అలంకరణలు చేపట్టాలని తాము విజ్ఞప్తి చేయడంతో శాసనసభ్యులు స్పందించి సంబంధిత అధికారుల చేత కౌకూర్లో



పూల అలంకరణ చేయించినందుకు ఫైట్ ఫర్ రైట్స్ జై భీమ్ సేన ప్రతినిధులు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు.

## షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో

# బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

■ **హాజరైన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్, వివిధ రాజకీయ పార్టీల నేతలు**



**ఉప్పల్, నవభూమి, ఏప్రిల్ 5–** షెడ్యూల్డ్ కులాల సేవా సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకలు చిల్కానగర్లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అతిథులుగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్, రాపోలు రాములు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ పెద్దలు హాజరై ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని అతిథులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడిగా, కేంద్ర మంత్రిగా దేశానికి ఆయన చేసిన



సేవలను కొనియాడారు. సుదీర్ఘ కాలంగా వివిధ శాఖల్లో కేంద్రం మంత్రిగా పనిచేసి అనేక రంగాల్లో విప్లవాత్మక మార్పులు, సంస్కరణలు తీసుకొచ్చిన ఘనత ఆయన సొంతమని తెలిపారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు కోండ్ర రాములు, పల్లాటి డేవిడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులైన బూర్గుల రమేష్, జెల్లీ మోహన్, రాజేష్ ముదిరాజ్, డప్పు దత్త సాయి, కొంపల్లి రవీందర్, ఈరెల్లి రవిందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, గోనె శ్రీకాంత్. సంఘం ప్రతినిధులు రామ్చర్ల బలరాం, పొడిశెట్టి కృష్ణ, పల్లె నర్సింగ్ రావు, నీరుడు అంజన్ కుమార్, విబి నరసింహ, రామ్ చందర్, పల్నాటి కృష్ణయ్య, దేవుళ్ళ పురుషోత్తం, మాస శేఖర్, అంతగల్ల అశోక్, అల్లిబిల్లి మహేందర్, కూరెల్లి యాదగిరి, వాతల యాదగిరి, చంద్రయ్య, చింతల ఐలయ్య, మారపాక నాగయ్య, మరపాక సాయిలు, నరసయ్య, మాస దామోదర్, సుందర్, రాజు, సుదర్శన్ పల్లె రాములు, జేరిపోతుల చంద్రయ్య, బొల్లం లక్ష్మణ్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

■ **నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన బాధితులకు రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/– , ల సీఎం సహాయనిధి నుండి సిఎం ఆర్ ఎఫ్ మంజూరి చేయించిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి గారు , బాచుపల్లి వాసులు కసి బాల రాజు గారికి – రూ . 60,000/
– ,నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వాసులు కొమరమ్మా యాదవ్ శనిగల రూ . –60,000/– , రమేశ్వరపు వెంకట సూర్య కుమారి కి రూ . –60,00/–, టేకుముడి శాంతి ప్రియ కి – రూ . 60,000/–, 125 డివిజన్ వాసులు సంభోజు మురళి చారి కి రూ –60,000/– , రాముని విజయ కి రూ –40,000/–, నర్సింహా రెడ్డి కి రూ – 47,500/–, 126 డివిజన్ వాసులు దుక్కిపాటి కరుణాకర్ రావు కి రూ . 60,000/–,127 డివిజన్



వాసులు నమ మంజుల కి రూ . 23,500/–, సూరారం మొహమ్మద్ నూర్ధన్ కి 14,000/–, పట్ల రాజి రెడ్డి కి రూ . 60,000/– సిఎం ఆర్ ఎఫ్ జూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, బోయిని వెంకటేష్, కోలన్ జీవన్ రెడ్డి, అంజాద్, 125 డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, గఫ్ఫార్, అజయ్, అమీర్ అలీ మరియు పాల్గొన్నారు

## ప్రగతి నగర్ ఇన్నాయిస్ సెంటర్ వద్ద తవ్వి వదిలేసిన వాటర్ వర్క్స్ అధికారులు వాహనదారులు ఇబ్బందులు



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్5:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతినగర్ లో ఇన్నాయిస్ సెంటర్ వద్ద వాటర్ వర్వాక్స్ రు 4 నెలల కిందట రిపేర్ల నిమిత్తం రోడ్డును తవ్వి మళ్ళీ సిమెంట్ ప్యాచ్ వర్క్ చేయకుండా మొదలు వేయడం వల్ల ఉదయం సాయంత్రం వాహనాలకి ఇబ్బంది కలుగుతుంది.. దీనిపై ఇప్పటికే మున్సిపల్ కమిషనర్ కి వాటర్ వర్క్స్ జిఎం సుబ్బరాయుడు దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదు. తక్షణ మేఈసమస్యను పరిష్కరించాలని కోరారు.

## నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా: కూన శ్రీశైలం గౌడ్





**కుత్బుల్లాపూర్-ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లోమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద నియోజకవర్గ ప్రజలతో కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పలు ఆహ్వానాలు, వినతిపత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.నియోజకవర్గ ప్రజల సంక్షేమనికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గం ప్రజల స్థానిక సమస్యలు పరిష్కరిస్తానన్నారు.సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం గణనీయంగా అభివృద్ధి జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘం నాయకులు,మహిళ సంఘాలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో పాటు తదితరులు పాల్గొన్నారు



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సిపిఐ నాయకులు జగద్గిరిగుట్ట లో పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది

నవభూమి/ కుత్బుల్లాపూర్,

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్,హైదరాబాద్లో ఘనంగా వేడుకలు

**ఖైరతాబాద్ ఏప్రిల్ 05 (నవభూమి ప్రతినిధి)-** భారతరత్న బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని టీఎన్జీవోస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు విక్రమ్ కుమార్, ప్రధాన కార్యదర్శి కుర్రాడి శ్రీనివాస్ అధ్యక్షతన, ముఖ్య అతిథిగా టిఎన్జిఓస్ సెంట్రల్ యూనియన్, ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) మరియు ఇతర హాజరైన వారు బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 'బాబుజీ' అని ముద్దుగా పిలువబడే బాబు జగ్జీవన్ రామ్ సామాజిక న్యాయం మరియు సమానత్వం యొక్క ప్రముఖ ఛాంపియన్. అణగారిన వర్గాల, ముఖ్యంగా దళిత సమాజం యొక్క అభ్యున్నతికి ఆయన జీవితాంతం అంకితభావం భారతదేశ సామాజిక-రాజకీయ దృశ్యంపై చెరగని ముద్ర వేసింది. డా.ఎస్.ఎం. హుస్సేని (ముజీబ్) బాబూజీ యొక్క అద్భుతమైన రాజకీయ జీవితం గురించి మాట్లాడారు, స్వాతంత్ర్య సమరయోధుడు, అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ మరియు డైనమిక్ అడ్మినిస్ట్రేటర్ పాత్రను నొక్కి చెప్పారు. రక్షణ, వ్యవసాయం



మరియు కార్మిక సహా వివిధ మంత్రిత్వ శాఖలకు ఆయన చేసిన గణనీయమైన సహకారాన్ని వారు గుర్తు చేశారు. సామాజిక న్యాయం పట్ల బాబూజీ అచంచలమైన నిబద్ధతపై దృష్టి సారించి, కుల ఆధారిత వివక్షను నిర్మూలించడానికి మరియు సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడానికి ఆయన

## గ్రామపంచాయతీ కార్మిక కార్మికులకు వేతనాలను చెల్లించండి

**మేడ్చల్ - ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** కార్మికులకు రావాల్సిన 5 నెలల వేతనాలను చెల్లించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల 5 నెలల వేతనాలను చెల్లించాలని జిల్లావ్యాప్తంగా గత నాలుగు రోజుల నుండి చేపడుతున్న ఆందోళన కార్యక్రమాలతో పాటు జిల్లా వ్యాప్తంగా సమస్యల పరిష్కారానికి నిరోధిక సమ్మె కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో జిల్లా లోని మేడ్చల్, షామీర్పేట్ మూడు చింతలపల్లి, మండలాల పరిధిలో పనిచేస్తున్న కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల ఆందోళన పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం జనవరి, ఫిబ్రవరి రెండు నెలలకు సంబంధించిన వేతనాలను విడుదల చేసిందని అయినప్పటికీ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలో మండలాల పరిధిలో పంచాయతీ కార్మికులకు వేతనాలు చెల్లించని పరిస్థితి ఏర్పడ్డదని ఆరోపించారు ఇప్పటికే 2024 నవంబర్ డిసెంబర్ రెండు నెలల వేతనాలు పెండింగ్లో ఉన్నాయని తాజాగా 2025 జనవరి నుంచి మార్చి వరకు



మూడు నెలలు మొత్తం ఐదు నెలల నుండి వేతనాలు రావాల్సి ఉన్నాయని తెలిపారు.ఈ వేతనాల ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ జిల్లా గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ పాత పద్ధతిలో కార్మికులకు వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలు 130 డివిజన్ రాజీవ్ గృహ కల్ప బస్టాండ దగ్గర సూరారం కాలనీలో జై భీమ్ నగర్ శివాలయ నగర్ లో. జై భీమ్ మహాసేన రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్ ఆధ్వర్యంలో కార్పొరేట్ హేమలత సురేష్ రెడ్డి. కె.కిషన్ రావు బాలరాజ్ ఆల్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి రామచంద్రర్ ఛైర్మన్ మేకలఎల్లయ్య కార్యదర్శి జీజే రత్నం కోశాధికారి ఏడుకొండలు రాజు .భాస్కర్ గ్యాస్ ర్ .రమ్య .జనార్ధన్ బాలు .డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్క పూలమాల వేసి నివాళులర్పి%శీ%చారు.డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలు 130 డివిజన్ రాజీవ్ కల్ప బస్టాండ్ దగ్గర జై భీమ్ మహాసేన



రాష్ట్ర అధ్యక్షులు గట్టు అశోక్ గారి ఆధ్వర్యంలో కార్పొరేట్ హేమలత సురేష్ రెడ్డి. కె.కిషన్ రావు బాలరాజ్ ఆల్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి ఏడుకొండలు రాజు భాస్కర్ గ్యాస్ ర్ .రమ్య జనార్ధన్ బాలు .డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ కి పూలమాల వేసి నివాళు లర్పి%శీ%చారు.

## గొప్ప సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

- **డిప్యూటీ ఫ్లోర్ లీడర్, 23వ డివిజన్ కార్పొరేటర్ షేక్ మక్బూల్**

**ఖమ్మం, నవభూమి ఏప్రిల్ 5:** మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప సంఘసంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్రామ్ సేవలు మరువలేనివని డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బుల్ పేర్కొన్నారు. జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని శనివారం టిఆర్ఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా షేక్ మక్బూల్ మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ దళిత, బహుజన వర్గాల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని కొనియాడారు. దేశ అభివృద్ధికి చేసిన సేవ మరువలేనిదని, నిస్వార్థ సేవా భావం, ప్రజలకు చేసిన అనేక సంక్షేమ సేవా కార్యక్రమాలు గుర్తుండి పోతాయన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో కీలకంగా వ్యవహరించిన రాజకీయ చతురుడని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి అభినందనీయం అన్నారు. కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని నిర్మించేందుకు పాటుబడిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. సమాజంలో సమానత్వాన్ని, సమగ్ర అభివృద్ధిని స్థాపించేందుకు కృషి చేయాలన్నారు.

## నాణ్యమైన విద్యను అందించాలి





**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** మాజీ మేయర్ శ్రీమతి శ్రీ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా బాచుపల్లి రోడ్ ఎస్బిఐ కాలనీ లో నూతనంగా ఏర్పాటు చేసిన లిటిల్ విల్లే ప్రీ స్కూల్ ప్రారంభోత్సవ వేడుకలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మేయర్ స్కూల్ నిర్వాహకులకు, ఉపాధ్యాయ బృందానికి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుదర్శన్రెడ్డి, విద్యార్థులు, స్కూల్ బృందం, వారి కుటుంబ సభ్యులు,సిబ్బంది ఇతర ముఖ్యులు పాల్గొన్నారు

## దళితుల హక్కులకై రాజీలేని పోరాటం చేసిన నాయకుడు బాబూ జగ్జీవన్ రామ్ : డా కోట నీలిమ



**సనత్ నగర్ 05, ఏప్రిల్ (నవభూమి):** దేశ రాజకీయరంగలో విశేషంగా కృషి చేయడమేగాక, సామాజిక న్యాయం, అస్పృశ్యత, కుల వివక్షకు వ్యతిరేకతకోసం అలుపెరుగని పోరాటం చేసిన ధీరుడు బాబూ జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ బన్సీలాల్ పేట్ సి.సి.నగర్, ఐ.డి.హెచ్. కాలనీలలో ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సరళమైన జనజీవనం కోసం సంఘ సంస్కరణలకై, పేదల, దళితుల హక్కులకై ముందునిలిచి పోరాడిన వ్యక్తి జగ్జీవన్ రాం అని డా.నీలిమ కొనియాడారు. అందరికీ న్యాయం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని ఈ సందర్భంగా డా.నీలిమ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట్ డివిజన్ నాయకులూ, కార్యకర్తలూ పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి

**ఖమ్మం, క్రైం, నవభూమి, ఏప్రిల్ 5:** భారత మాజీ ఉప రాష్ట్రపతి డా. బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో, ఆధునిక భారత దేశ నిర్మాణంలో అయన స్ఫూర్తివంతమైన సేవలు అందించారని కొనియాడారు. సమసమాజ స్థాపన కోసం బాబూ జగ్జీవన్ రామ్ జీవితాంతం సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రవీందర్ రెడ్డి, సిఐలు స్వామి, రమేష్, ఆర్ఐ కామరాజు, సెక్షన్ సూపరిండెట్ జానకి రామ్, ఐటి కోర్ టీమ్ ఎస్సై సత్యనారాయణ పాల్గొన్నారు.

# మేడ్చల్‌లో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు

### ■ పాల్గొన్న కాంగ్రెస్ నేతలు





**మేడ్చల్ - ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రావు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంద్భంగా మేడ్చల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ భారత తొలి ఉప ప్రధానిగా స్వాతంత్ర సమరయోధుడు, జాతీయ ఉద్యమ నాయకుడని కొనియాడారు. వ్యవసాయ రంగంలో హరిత విప్లవం తీసుకువచ్చి ఆహార ధాన్యాల కొరతను అధిగమించిన మహనీయుడని పేర్కొన్నారు ఇండో పాకిస్తాన్ యుద్ధ సమయంలో రక్షణ శాఖ మంత్రిగా బంగ్లాదేశ్ విముక్తి 1952 నుండి 1986 వరకు సుదీర్ఘకాలం పార్లమెంట్ సభ్యునిగా సేవలందించిన మహనీయుడని అభినందించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు వేముల శ్రీనివాస్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాకేష్ మాజీ ఉపసర్పంచ్ మర్రి నరసింహారెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉద్దండ పురం సత్యనారాయణ మాజీ కౌన్సిలర్ కొడి మహేష్ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి దుర్గం వెంకటేష్ పానుగంటి బాలకృష్ణ రామకృష్ణ రాజశేఖర్ రెడ్డి రాజు చిట్టి నాయకులు పాల్గొన్నారు అత్వెల్లి లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను మేడ్చల్ మండలం అత్వెల్లి లో ఘనంగా నిర్వహించారు నవచైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరుగని కృషి చేసిన సంఘ సంస్కర్త, స్వాతంత్ర్య సమరయోధులు అని కొనియాడారుఈ కార్యక్రమంలో నవచైతన్య సంఘం అధ్యక్షుడు దర్శనాల సాయిలు, బీజేపీ నాయకులు జాకట ప్రేమ్ దాస్, జాకట బాబు రాజు (జేబీఆర్), టీచర్ జాకట ప్రేమ్ కుమార్ సంఘం నాయకులు దర్శనాల కృష్ణ, గడ్డం బాబు,గడ్డం నర్సింగ్ రావు,వెంకట్రావు,ఎర్రోళ్ల దయానంద్,అశోక్,ప్రవీణ్ కుమార్,దుందిగల్లా సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపోచంపల్లి మున్సిపల్‌లో ఘనంగా బాబూ జగ్జీవన్ రావు 118వ జయంతి వేడుకలు

### ■ "బాబు జగ్జీవన్ రామ్ ఆశా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి : కుండ భానుచందర్



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్:(నవభూమి ప్రతినిధి)** పగుండ్ల పోచంపల్లి మున్సిపల్ పట్టణంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుండ భానుచందర్ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ 118 జయంతివేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు కుండా భానుచందర్ మాట్లాడుతూ అనగారిన వర్గాల కోసం, అహర్నిశలు కృషి చేసిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. దళిత పీడిత వర్గాల కోసం ఎన్నో ఉద్యమాలు చేసి చట్టాలను అమలు చేసిన గొప్ప నాయకుడు అని భానుచందర్ కొనియాడారు,భారతదేశ తొలి ఉప ప్రధానమంత్రిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని కూడా ఆయన గుర్తు చేశారు, భారత రాజ్యాంగాన్ని పార్లమెంట్లో అమలు పరచడం కోసం కూడా బాబు జగ్జీవన్ రామ్ ముఖ్య పాత్ర పోషించారన్నారు, ఉప ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు ఎన్నో రైతు చట్టాలను మహిళా చట్టాలను తీసుకొచ్చుట గొప్ప నాయకుడు కూడా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని భానుచందర్ తెలిపారు,ఈ యొక్క కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింహా యాదవ్, గుండ్లపోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కుండ భానుచందర్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు సాయి పేట శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి,మాజీ కౌన్సిలర్లు మల్లికార్జున్, హేమంత్ రెడ్డి,బాలరాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారెపల్లి సుధాకర్, మధుసూదన్ రెడ్డి, బిజెపి నాయకులు కిషన్,నాగరాజ్, బి ఆర్ ఎస్ నాయకులు సంజీవ గౌడ్, కృష్ణ రెడ్డి, నరహరి, ఎమ్మార్పీఎస్ నాయకులు దప్పు నర్సింగ్ రావు, దప్పు మహేష్, ముక్కిడిగాళ్ల మహేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు,

# జీడిమెట్లలో జై బాపు జై భీమ్ జై సంవిధాన్




**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్5: (నవభూమి ప్రతినిధి)** ఏఐసిసి అత్యంత ప్రతిష్ఠాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జ్ కాంగ్రెస్ పార్టీ కోలన్ హన్మంత్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టి పి సి సి ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి , కుత్బుల్లాపూర్ కోఆర్డినేటర్ ఉజ్మా షాకీర్ ఆదేశాల మేరకు 132జీడిమెట్ల డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్ అధ్వర్యంలో జీడిమెట్ల డివిజన్ లోని ప్రసూనా నగర్ నుండి సుచిత్ర, రాఘవేంద్ర కాలని వరకు నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి తో కలిసి పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షులు దమ్మని శ్రవణ్ కుమార్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొరిగే బాలప్ప ,బ్లాక్ ప్రెసిడెంట్ బండి శ్రీనివాస్ ,బ్లాక్ సెక్రటరీ ఏ పుల్లం రాజు , డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ల ప్రవీణ్ ,డివిజన్ మహిళా అధ్యక్షురాలు సుజాత యాదవ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు బేకు పల్లవి ,బి లక్ష్మి కనకయ్య , సత్యనారాయణ చారి ,గొరిగే ఆంజనేయిలు , ఉద్దామర్రి మురళి , ఆదిత్య , కుమార్ యాదవ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూర్ణ చెందర్ ,సి హెచ్ లక్ష్మి , విజయలక్ష్మి , జీడిమెట్ల విజ్జమ్మ , కవితమ్మ కృష్ణవేణి , శోభా రెడ్డి గారు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న భాజపా ప్రభుత్వం దేశ రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను ప్రజలందరికీ తెలియచేస్తూ, జాతిపిత మహాత్మా గాంధీ రాజ్యాంగ రచయిత అంబేడ్కర్ త్యాగాలను తెలియచేస్తు ప్రజలను చైతన్యవంతం చేయడం కోసమే ఈ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు తెలిపారు

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్– ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని సూరారం డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్ లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, కూన శ్రీశైలం గౌడ్ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ గారు మాట్లాడుతూ బాబూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు.. భారత అత్యున్నత ఉప ప్రధాని పదవిని అధిష్టించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు.. ఆ గొప్ప యోధుడికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జేమ్స్, ప్రేమ్ కుమార్, డి.రవీందర్, విజయ్ భాస్కర్, సిద్దయ్య, దేవయ్య, నర్సింలు, యాదగిరి, సత్యనారాయణ దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు, నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా అభివృద్ధే ధ్యేయం, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా రేపు శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా పలు ప్రాంతాల్లో జరగబోయే నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు. హీరో

# శ్రీ వెంకటేశ్వర సేవాసమితి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం

**ఎర్రుపాలెం, నవభూమి, ఏప్రియల్ 5:** జమలాపురం గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం ఆలయానికి వచ్చిన భక్తులకు గుంటూరు జిల్లా దొండపాడు గ్రామానికి చెందిన మద్దిరాల వెంకయ్య సుబ్బమ్మ, మద్దిరాల శ్రీనివాస్ విజయలక్ష్మి దంపతుల వితరణతో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.శ్రీ వేంకటేశ్వర అన్నదాన సేవాసమితి ఆధ్వర్యంలో ప్రతి శనివారం దాతల సహకారంతో అన్నదానం నిర్వహిస్తు న్నట్లు సేవాసమితి కార్యదర్శి నారాయణ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సేవా అధ్యక్షులు బొబ్బాకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షులు ఈశ్వరచంద్ర విద్యాసాగర్, ఉపాధ్యక్షురాలు గిరిజ లక్ష్మి,సహాయ కార్యదర్శి చింత కిషోర్,కోశాధికారి వీరమాచినేని వెంకటకృష్ణ,మాజీ ఈవో అల్లూరి విష్ణుమూర్తి,గొల్లపూడి వెంకటేశ్వరరావు,చొప్పవరపు శ్రీనివాసరావు కాకుమాను లీలాకృష్ణ, సేవా సమితి సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# జై భీమ్ జై బాపు జై సంవిధాన్ పాదయాత్ర

**కుత్బుల్లాపూర్ – ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** ఏఐసిసి అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశవ్యాప్తంగా తీసుకున్న జై భీమ్ జై బాపు జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో 2,22,23 వ వార్డులలో నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న టిపిసిసిరాష్ట్రప్రధాకార్యదర్శి,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిఈ సంధర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ,సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు..పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం అన్నారు.. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు మరియు ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గార్ల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ర్యాలీ నిర్వహిస్తుందన్నారు.. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్ల దివాకర్, వీరబాబు,బండ్ల విజయ్, వాసు, శ్రీనివాస్, రమేష్, గోలి శ్రీనివాస్, మండాడి రమేష్,గూడూరు మురలీకృష్ణ, శ్రీను , ఇంద్రజిత్ రెడ్డి ,కడియాల ఇందిర,గోలి విజయలక్ష్మి ,శ్రీనివాస్ రెడ్డి, చౌదరి,




అరవింద్, కోలన్ జీవన్ రెడ్డి, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, నారాయణ రెడ్డి, రఫాత్, మహేష్, శ్రీశైలం యాదవ్, రాములు నాయక్, నాని, బల్వంత్ రెడ్డి, రవి, పండు శ్రీనివాస్,,మేకల క్రాంతి, రమేష్, గంగాధర్, రాజి రెడ్డి, సురేందర్, నవీన్, మురళి కృష్ణ, శ్రీనివాస్, అలాటి శ్రీనివాస్, అంజనేయులు వర్మ, మధుసూదన్ రెడ్డి, చిరంజీవి, రాంచందర్ నాయక్, హరియా నాయక్, లోకనంద్, శ్రీకాంత్ రెడ్డి, కోటేశ్వరి, మల్లికార్జున్, నవ్య, మౌళీశ్వర్, తులసి దాస్, రవీందర్, మురళి, హరీష్, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి, రాజేందర్, జీతు, శ్రీదేవి, యశోద, లక్ష్మి, గిరిజ కుమారి, సునీత, బిక్కన్ షా , కరుణ, నగిన, నాగరాజు, , సత్యనారాయణ రెడ్డి,స్వరూప, రామ, రాధా, అమరావతి, సరితా, సత్య వతి, దేవి, శివ కుమార్, పవన్, సుబ్బు, మొహ్మద్, వెంకటేష్ రావు యాదవ్, నవీన్, రఘు, వీణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాము యాదవ్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

- మహిళ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు లక్కుమల్ల కల్పన వినతి
- ఎమ్మెల్యే మల్‌రెడ్డి మంత్రి కావాలని ప్రత్యేక పూజ





**ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 5 (నవభూమి ప్రతినిధి):** రాజకీయంగా అపార అనుభవం కలిగిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి కేటాయించాలని మహిళ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షురాలు లక్కుమల్ల కల్పన పార్టీ అధిష్టానాన్ని కోరారు. ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి దేవలయంలో శనివారం మహిళా కాంగ్రెస్ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దుసారి లావణ్య బాల శివుడుగౌడ్ తో కలిసి ఆమె మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో సీనియర్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డికి మంత్రి పదవి ఇచ్చి జిల్లా సమగ్ర అభివృద్ధికి సహకరించాలని అధిష్టానాన్ని కోరారు. రాజకీయాల్లో అపార అనుభవం ఉంది, ప్రజా సమస్యల పట్ల అవగాహన ఉన్న ఆయనకు మంత్రి పదవి ఇవ్వాలని అన్నారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కేవలం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితోనే సాధ్యమని, ఆయన పట్ల విశ్వాసంతో నియోజకవర్గ ప్రజలు భారీ మెజారిటీతో విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొర నాగరాణి, భర్త జ్యోతి. మొర పల్లవి, శ్రీలేఖ, పల్లవి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు

# సీఎం రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన జేఎన్టీయూ హెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి

**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ హెచ్ ఉప కులపతిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా జేఎన్టీయూహెచ్ ఉపకులపతి ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెఎన్టీయూహెచ్ లోని విద్యార్థులకు, అధ్యాపకులకు, సిబ్బందికి అందించిన మద్దతును ప్రశంసిస్తూ, ఆయన రాష్ట్ర విద్యా రంగంలో అందించిన గొప్ప కృషిని అంగీకరించారు. ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్య, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి రంగాలలో చేపట్టిన పథకాలు ఎంతో ప్రగతిశీలంగా ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి దూరదర్శితిని, వ్యూహాత్మక ఆలోచనలను నేను ఎప్పటికప్పుడు గౌరవిస్తున్నాని తెలిపారు. రాష్ట్రంలోని విద్యా రంగానికి ఆయన కల్పించే మద్దతు మరింత బలపడటానికి మార్గాన్ని సుగమం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెఎన్టీయూహెచ్ లో జరుగుతున్న ప్రగతిని



ప్రశంసిస్తూ, విద్యా, పరిశోధన, సాంకేతిక రంగాలలో మరింతగా ముందుకు వెళ్లేందుకు ప్రభుత్వం అందరితో కలిసి పని చేయాలని సూచించారు. ఆయన జెఎన్టీయూహెచ్ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తీసుకుంటున్న చర్యలను మద్దతు ఇవ్వాలని ప్రొఫెసర్ కిషన్ కుమార్ రెడ్డి ని ఆశీర్వదించారు. ఈ సమావేశం ఒక స్నేహపూర్వక వాతావరణంలో జరిగినప్పటికీ, ఇది రాష్ట్రంలోని ఉన్నత విద్యా రంగానికి సంబంధించి కొన్ని కీలకమైన నిర్ణయాలను స్వీకరించేందుకు మార్గం కల్పించిందన్నారు

# దళితుల అభ్యున్నతికి డాక్టర్ జగ్ జీవన్ సేవలు మరువలేనివి



**కుత్బుల్లాపూర్ -ఎప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** డాక్టర్ బాబు జగజీవన్ రామ్ జయంతి ఉత్సవాలు కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మున్సిపల్ సర్కిల్ లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు రాస మల్ల యాదగిరి మాదిగ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రైటర్ అయితే జగ్జీవన్ రామ్ ఒక ఫైటర్ గా దళిత అభ్యున్నతికి పనిచేశారని కొనియాడారు అదేవిధంగా అత్యధిక పార్లమెంటరీ మెంబర్గా స్వాతంత్ర సమరయోధులుగా ఉప ప్రధానిగా ఈ దేశానికి ఎన్నో సేవలందించారని గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి ఇసురం రమేష్ మాదిగ ముఖ్య సలహాదారు మట్టా నర్సింలు మాల మాదిగ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు నడిమి దొడ్డి సలోమి పిల్లి రత్నకాంత్ వెంకటేష్ కొమురయ్య తదితరులు పాల్గొన్నారు

# చారిత్రాత్మకమైన శ్రీరామ మందిరంలో 73వ సీతారాముల కళ్యాణోత్సవానికి భారీ ఏర్పాట్లు

### కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్న జనగామ రాజు దంపతులు

### పట్టు వస్త్రాలు, వడి బియ్యం సమర్పించనున్న శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్మెట్ లో చారిత్రాత్మకమైన శ్రీ రామ మందిరంలో 73 వ కళ్యాణోత్సవానికి మందిరం కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆదివారం ఉదయం 11:30 గంటలకు ప్రారంభమయ్యే కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు పరిసర ప్రాంతాల నుంచి వేలాదిగా భక్తజన సందోహం తరలి వస్తున్నట్లు మందిరం కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కళ్యాణోత్సవాన్ని నేరేడ్మెట్ ప్రాంత నివాసి జనగామ రాజు సునీత దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. శ్రీ సీతారామ కళ్యాణోత్సవంఅనంతరం సాయంత్రం శ్రీ సీతారాముల శోభయాత్రను కన్నుల పండుగ నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వారు తెలిపారు

# జై గురుదత్త ఆశీస్సులు అందుకున్న నేతలు

**కుత్బుల్లాపూర్ -ఎప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** అవధూత దత్త పీఠాధిపతి పరమ పూజ్య జగద్గురు లిశ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీలి వారిని దుండిగల్ ఆశ్రమంలో లిప్రత్యేకంగా కలిసి స్వామి వారి ఆశీర్వచనలు తీసుకోవటం జరిగింది



# భారత రాజకీయాల్లో సామాజిక సమానత్వానికి నిలువెత్తు ప్రతిరూపం బాబూ జగ్జీవన్ రామ్

### ■ శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్



**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05, (నవభూమి ప్రతినిధి) :** భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ భారత రాజకీయాల్లో సామాజిక సమానత్వానికి నిలువెత్తు ప్రతిరూపమని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వేంకటేశ్వర రావు లు అన్నారు. భారతదేశ మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను స్మరించుకుంటూ శనివారం బాలానగర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ కాలనీ డివిజన్‌లో ఉన్న రిక్షా పుల్లర్స్ కాలనీలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్ళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆయన విలువలు, ఆలోచనలు ప్రతి ఒక్కరికి ప్రేరణ కలిగించేవన్నారు. బాబు జగ్జీవన్ రామ్ త్యాగాలను, సామాజిక న్యాయానికి ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. ఆయన జీవితంలో ఆదర్శంగా తీసుకుని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు

# జేఎన్టీయూ హెచ్ పరిపాలనా భవనంలో ఘనంగా బాబు జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు

### ■ హాజరైన ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డిలు





**కూకట్‌పల్లి, ఏప్రిల్ 05, (నవభూమి ప్రతినిధి) :** జేఎన్టీయూ హెచ్ పరిపాలనా భవనంలో శనివారం ఘనంగా బాబు జగ్జీవన్ రాం 117వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జేఎన్టీయూ హెచ్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ టి. కిషన్ కుమార్ రెడ్డి హాజరయ్యారు. భారత మాజీ ఉప ప్రధానమంత్రి, మహానాయకుడు డా. బాబు జగ్జీవన్ రాం 117వ జయంతి సందర్భంగా శనివారం జేఎన్టీయూ హెచ్ పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన బాబు జగ్జీవన్ రాం చిత్రపటానికి ఆయనతో పాటు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు, రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి, వివిధ డైరెక్టర్లు, ప్రిన్సిపాళ్లు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొని పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రాం సమానత్వం కోసం, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడారు. ఆయన చెప్పిన సమాజంలోని ప్రతి ఒక్కరి కన్నీటి చినుకును తుడిచేందుకు ప్రయత్నించగలిగితే అదే నిజమైన సేవ అనే మాటలు ఈనాటికీ ప్రసక్తి కలిగినవే అన్నారు. మనం కూడా అదే మార్గాన్ని అనుసరిస్తూ, సమానత్వం ఆధారంగా అభివృద్ధి చెందే సమాజాన్ని నిర్మించాలన్నదే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గతంలో మన దేశంలో ప్రబలంగా ఉన్న అంటరానితన విధానాలు ఎంతో మంది జీవితాల్లో అన్యాయం చేశాయన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించేలా, తేడాలేని సామాజిక వ్యవస్థను నిర్మించేందుకు మనమంతా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రెక్టర్ ప్రొఫెసర్ కె. విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ డా. బాబు జగ్జీవన్ రాం జీవితం ప్రతి యువతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. చిన్న వయస్సులోనే వివక్షను ఎదుర్కొన్న ఆయన, విద్యను ఆయుధంగా చేసుకొని సమాజ సేవకే జీవితం అంకితమిచ్చారన్నారు. ఈ కార్యక్రమం ముగింపు ను నిర్వహించిన, ఎస్సీ, ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ డా. మాధవి కుమారి హాజరైన అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

### ■ ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే, కార్పొరేటర్

**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. శనివారం బాబూ జీ జయంతి సందర్భంగా గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రామ్ యాదవ్ తో కలిసి బాబూ జీ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాము యాదవ్ ,రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న , బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భూదేవి నగర్ చౌరస్తాలో ఘనంగా బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు





**అల్వాల్, నవభూమి ప్రతినిధి, ఏప్రిల్ 4 :** బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భూదేవి నగర్ ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఏ బ్లాక్ అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ ఆధ్వర్యంలో మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజు జితేంద్రనాథ్ నిమ్మ అశోక్ రెడ్డి చంద్రశేఖర్ లక్ష్మీకాంతరెడ్డి బొబ్బిలి సురేందర్ రెడ్డి కృష్ణ గౌడ్ కిట్టు మల్లెల శివ రఘు శ్రీనివాస్ గౌడ్ సాయికుమార్ కేబుల్ శేఖర్ నాగేశ్వరరావు వీనస్ మేరీ పద్మ లక్ష్మీ జ్యోతి రమాదేవి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు తదనంతరం జై బాపు జై భీమ్ జై సంధాన్ అభియాన్ పాదయాత్ర కొనసాగించారు వెంకటాపురంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి పనులను వారికి విన్నవించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం పాల్గొన్నారు పాదయాత్ర వివరాలను అందజేశారు

# డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - ఏప్రిల్ 5:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని సూరారం డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్ లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి గారు . ఆ మహనీయుని విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతు బాబూజీ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు.భారత అత్యున్నత ఉప ప్రధాని పదవిని అధిష్టించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి అన్నారు..ఆ గొప్ప యోధుడికి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్యవేదిక కమిటీ చైర్మన్ డాక్టర్ అవిజ జేమ్స్,130 డివిజన్ అధ్యక్షులు సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, 129 డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్య నారాయణ , 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు, నాయకులతో పాల్గొన్నారు

# విద్యార్థి సర్వతోముఖ అభివృద్ధికి పాఠశాల పునాది

- పిల్లల్ని సరైన దిశలో ప్రోత్సహించండి
- బెటాలియన్ కమాండెంట్ పెద్దబాబు
- విశ్వశాంతిలో 110 మందికి ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రదానం





**సత్తుపల్లి, నవభూమి, ఏప్రిల్ 5 :** విద్యార్థి దశలో చదువుతోపాటు విభిన్న రంగాలలో రాణించడానికి పాఠశాల పునాదిగా పనిచేస్తుందని గంగారం 15వ బెటాలియన్ దళాధిపతి పెద్దబాబు అన్నారు. విశ్వశాంతి విద్యాలయంలో 110 విజ్ఞాన శాస్త్ర అంశాలను ప్రధానంగా తీసుకుని 110 మంది విద్యార్థులు డూ సంథింగ్ గ్రేట్ పేరిట ప్రదర్శించిన అంశాలు చాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సంస్థ గుర్తింపు పొందాయి. ఈ సందర్భంగా సంస్థ నుండి వచ్చిన ప్రతిభ గుర్తింపు పత్రాలను శనివారం కమాండెంట్ పెద్ద బాబు, అసిస్టెంట్ కమాండెంట్ రంగారెడ్డి లచే 110 మంది విద్యార్థులకు అందచేసారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కమాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను ప్రోత్సహించడానికి ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగపడతా యన్నారు. ఇక్కడ చదువుతోపాటు వేమన శతకం, భగవద్గీత , చేతిరాత, ప్రముఖ దినాలు తదితర అంశాలపై అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. సహాయ దళాధిపతి రంగారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యక్ష దైవాలన్నారు. పిల్లల ముందు గురువులను కించపరచడం మానుకోవాలని తల్లిదండ్రుల కు సూచించారు. ఉపాధ్యాయులు , తల్లిదండ్రులు కలిసి విద్యార్థులను సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు అద్భుతాలు సృష్టిస్తారన్నారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ఏడాది 62 మంది విద్యార్థులతో సైంటిఫిక్ ఫ్యాక్ట్స్ ఎక్స్పరిమెంట్స్ అనే అంశంపై తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించటం జరిగిందన్నారు. ఆ స్ఫూర్తితో ఈ ఏడాది ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కొరకు కృషి జరిగిందని అన్నారు. కార్యక్రమంలో బెటాలియన్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ సాయిబాబా,పాఠశాల యాజమాన్యం సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# కేటీపీఎస్ ఆరో దశ నిర్మాణ కార్మికులను ఆర్టిజన్‌లుగా విధుల్లోకి తీసుకోవాలి

- బిఆర్ఎస్ నాయకులు వనమా రాఘవ, కిలారు డిమాండ్





**పాల్వంచ ఏప్రిల్ 5 నవభూమి ప్రతినిధి:** కేటీపీఎస్ అరవ దశ నిర్మాణ కార్మికులను ఆర్టిజన్ లుగా కేటీపీఎస్ సంస్థ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వనమా రాఘవేంద్ర రావు, కిలారు నాగేశ్వరావు డిమాండ్ చేశారు. గత పదకొండు రోజులుగా నిర్మాణ కార్మికులు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరాన్ని శనివారం వారు సందర్శించి, కార్మికులకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్బంగా కార్మికుల నుద్దేశించి వారు మాట్లాడుతూ అరవ దశ నిర్మాణ కార్మికులు చేస్తున్న ఆందోళనలో బిఆర్ఎస్ పార్టీ పాల్గొంటుందని, కేటీపీఎస్ సంస్థతో వనమా కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందన్నారు. కేటీపీఎస్ కార్మికుల సంక్షేమం కోసం గతంలో ఎన్నో ఉద్యమాలు ఆందోళనలు చేశామన్నారు.

కేటీపీఎస్ 6వ దశ, 7వ దశ నిర్మాణానికి వనమా కృషి మరువలేనిదన్నారు. 2012-2013 లో కేటీపీఎస్ నిర్మాణ కార్మికుల కోసం నాలుగు రోజులు కేటీపీఎస్ 6వ దశ ముందు వనమా రాఘువ ఆమరణ నిరాహార దీక్ష చేయటం జరిగిందన్నారు. ఆ నాడు తన నిరాహార దీక్షకు కేటీపీఎస్ లోని యూనియన్ లకు, అతీతంగా మద్దతు ఇవ్వడం కేటీపీఎస్ చరిత్రలోనే ఒక కీలక సంఘటనన్నారు. ఆనాడు తనకు మద్దతుగా కేటీపీఎస్ బంద్ విషయంలో అన్ని యూనియన్స్ మద్దతు ఇవ్వడం ఎన్నటికీ మరువ లేని విషయమన్నారు. కార్మికుల కోసం ఆనాడు కానీ ఈనాడు కానీ వెనుకడుగు వేసేది లేదన్నారు. హైదరాబాద్ లో కెసిఆర్ ను వనమా కలుస్తున్నారని, కేటీపీఎస్ నిర్మాణ కార్మికుల సమస్యను ఆయనకు వివరిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కిలారి నాగేశ్వరరావు, పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు పూసల విశ్వనాథం, డిష్ నాయుడు, మల్లెల రవి చందర్, దాసరి నాగేశ్వరరావు, కాల్వ ప్రకాష్, భూక్య చందు నాయక్, సమ్మయ్య గౌడ్, బిఆర్ఎస్వి పట్టణ అధ్యక్షులు దుర్గాప్రసాద్, జనరల్ సెక్రటరీ కంచర్ల రామారావు, బేతంశెట్టి విజయ్, తెలంగాణ కేటీపీఎస్ సురేష్, మాజీ ఎంపీటీసీ గురవయ్య, పునుగుల ఉదయ్, కుంపటి శివ, వెంకట్ నారాయణ, కాపు సంఘం ప్రెసిడెంట్ రంగయ్య, పత్తిపాటి శ్రీను, బొల్లేరిగూడెం కోదండరావు, డాక్టర్ మధు, తెలంగాణ నగర్ గిరి, జక్కుల వెంకటేశ్వర్లు, తెలంగాణ రవి, మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల, నవభారత్ ఆనంద్ లతో పాటు నిర్మాణ కార్మికుల ఆర్గనైజర్స్, వాంగులోత్ హరి రామ్, బి మురళీకృష్ణ, భూక్య లక్ష్మణ్ నాయక్, ఏ చంటి, బద్రు, జమున, కేటీపీఎస్ సత్యవతి తదితరులు పాల్గొన్నారు

# పైలాన్ ఆవిష్కరణ

**రంగారెడ్డి జిల్లా కోర్టులు-నవభూమి:** రంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ 1999-2024 పైలాన్‌ను జస్టిస్ ఫోన్ శ్యావమ్ కోశయ్, జస్టిస్ హైకోర్టు అఫ్ తెలంగాణ అడ్మినిస్ట్రేటేట్ హెూనురబ్లె శ్రీ జస్టిస్ సరే. విజయాసేన్ రెడ్డి,హై కోర్ట్ అఫ్ తెలంగాణ రంగారెడ్డి,బార్ అసోసియే షన్ రంగారెడ్డి జిల్లా వై. కొండల్‌రెడ్డి, ఎస్ శశిధర్‌తో పాటు రంగారెడ్డి జిల్లా న్యాయవాదులు,కోర్టు సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

